

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 7 ఏప్రిల్ 2025 పేజీలు 14


### ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో
# శ్రీరామ నవమి శోభయాత్ర

శోభయాత్రకు భారీగా తరలివచ్చిన యువకులు....జై శ్రీరామ్ నామస్మరణతో దద్దరిల్లిన పరిసరాలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి శోభయాత్ర ఆదివారం మధ్యాహ్నం ధూల్‌పేట్ గంగాబౌళిలోని ఆశాష్‌పురి దేవాలయంనుంచి గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ఆధ్వర్యంలో భారీ ఏత్తున శ్రీరామ నవమి శోభయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా జై శ్రీరామ్....నామస్మరణతో శోభయాత్రలో పాల్గొన్న రామ భక్తులను ఎంతో ఉత్సాహవంతులుగా మార్చారు. భారీ సంఖ్యలో జంట నగరాలతోపాటు ఇతర జిల్లాలనుంచికూడ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ చేపట్టిన శ్రీరామ నవమి శోభయాత్రకు చేతిలో కాషాయ జెండాలను చేతబట్టి,జై శ్రీరామ్ అంటూ గట్టీ నినాదాలు చేస్తూ శోభయాత్రలో మిగతా 2లో

### హెచ్‌సియూ భూములను
# కాపాడుకోవాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి సరిగా లేదు
- ఎస్సీ ,ఎస్టీ ,బీసీలు చదవకుండా కుట్రలు చేస్తున్నారు
- రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే
- ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకోవాలి
- 40 వేల ఎకరాలు రాష్ట్రంలో అమ్మాలని ప్రభుత్వం చూస్తుంది
- పోలీస్ క్యాంపులు, లాఠీ చార్జీలు మానుకోవాలి
- విద్యార్థులు పట్టుదలతో పోరాటం చేయండి
- ప్రభుత్వం ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెచ్సియూ భూములను అమ్మాలని చూస్తున్న రేవంత్ రెడ్డి వైఖరి సరిగా లేదని, యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో హెచ్ సి యు మరియు ఓయూ జెసి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమి అమ్మకాలను ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని కోరారు. మిగతా 2లో

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే
- శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లిలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు దంపతులు నివాసం నుంచి రామాలయం కు పాదయాత్ర ద్వారా తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. విద్యుత్ దీపాలంకరణలతో రకరకాల వుష్పాలతో రామాలయం దేదీప్యమానంగా అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా మంచినీరు, మజ్జిగ చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు. దాదావు 50 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ దాదావు 436 ఏళ్ల చరిత్ర గల ఈ రామాలయాన్ని సొంత నిధులతో గ్రామస్తులు మిగతా 2లో



# హెచ్‌సియూ భూములను కాపాడుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**వేలంలో ఎవరు పాల్గొన్నా, వచ్చే బిజెపి ప్రభుత్వంలో భూములను లాక్కొని యూనివర్సిటీని విస్తరిస్తామని అన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకోవాలని సూచించారు. సీఎం తన వైఖరి మార్చుకోవాలని లేకుంటే నిరంకుశ కేసీఆర్ లా కూలిపోతాడని హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరో 40 వేల ఎకరాల ప్రజా భూములను అమ్మాలని చూస్తున్నదని అన్నారు. దీనిని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులను అభినందించారు. మరింత పట్టుదలతో పోరాటం చేయాలని కోరారు. విద్యార్థులకు ప్రధాని కలిసే అవకాశం కల్పిస్తానని, సుప్రీంకోర్టులో కేసులు వేద్దామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భూముల లీజులపై ప్రభుత్వం విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని కోరారు. యూనివర్సిటీ భూములపై అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ ,అనంతయ్య, మణికంఠ, రాజేందర్, రాజు నేత, రాందేవ్ మోడీ, లింగస్వామి, లింగం ముదిరాజు, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం






కాప్రా:మేజర్ న్యూస్ : శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ శ్రీ శివసాయినగర్ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం లో కుందనపల్లి బాలమణి నరసింహ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రజ్జురి పావని మణిపాల్ రెడ్డి కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహకులు మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను జమ్మిగడ్డ ప్రాంతంలోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం వద్ద గత 6 సంవత్సరాల నుంచి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం అన్నదాన వితరణతోపాటు, భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందచేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దావురం కుమారస్వామి, రేగళ్ల సతీష్ రెడ్డి, షేర్ మన్నెమ్మ,హోటల్ రాజు, బాలానర్సింహా, మాట్లగిర,చిన్నారావు, ప్రమోద్, కాలనీవాసులు మిలట్రీ సత్యనారాయణ, ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గురు స్వామి, కాలనీ అధ్యక్షులు జానకి రాములు, ప్రధాన కార్యదర్శి, ప్రసాద్, డి.నరసింహ, వెంకట్ రెడ్డి, మహేష్, మొగులయ్య, రామచందర్, రాజు, శ్రీనివాస్, జోగారావు, సుబ్బారావు, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రాంబాబు, పాపరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం కూచిపూడి నృత్య సంస్థ విద్యార్థి చిరంజీవి సాన్వి శ్రీ కి బాలల ఉగాది పురస్కారం

- ప్రతిభను గుర్తించి పురస్కారం అందజేసిన రసమయి సాహిత్య సాంస్కృతిక సంస్థ
- సాన్వి శ్రీ ని అభినందించిన మ్యూజిక్ గురు డా. వెంకట్, మనోజ్ఞ, తల్లిదండ్రులు







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఉత్తరాది నుంచి దక్షిణాది వరకు కూచిపూడి నృత్యంలో ఎన్నో ప్రదర్శనలు మరెన్నో పురస్కారాలు సొంతం చేసుకున్న ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం కూచిపూడి నృత్య సంస్థ విద్యార్థి సాన్వి శ్రీ కి విశిష్టమైన బాలల ఉగాది పురస్కారం దిక్కంది. నాట్యం మీద ఎంతో మక్కువ ఉన్న సాన్వి శ్రీ తన రెండవ ఏట నుంచి కూచిపూడి నాట్యాన్ని శ్రీ మతి డా. కృష్ణకుమారి, డా. మనోజ్ఞ ల దగ్గర అభ్యసించింది. చిన్నారి మక్కువను, ప్రతిభను గుర్తించిన రసమయి సాహిత్య సాంస్కృతిక సంస్థ వారు చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాజ గాన సభ లో బాలల ఉగాది పురస్కారాన్ని బహుకరించారు. ఈ పురస్కారాన్ని విశ్రాంత ఇన్‌కమ్ టాక్స్ ఛీఫ్ కమీషనర్ ఎం. నరసింహప్ప, భూగర్భ డైరెక్టర్ డా. రాజగోపాల్, రసమయి సంస్థ అధ్యక్షులు యం.కె. రాము, ములుగు శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ కళా రత్న అవార్డు గ్రహీత ఎం.కె.ఆశాలత ల చేతుల మీదుగా అందించారు. సాన్వి శ్రీ చిన్నతనం నుంచే అంచెలంచెలుగా భారత నలుమూలల తన ప్రతిభను చాటుకుంటూ పెద్దల మన్ననలు పొందింది. చిన్న వయస్సులో ఇంతటి ప్రతిభను చాటి పెద్దల మన్ననలు పొందడం ఎంతో ఆనందాన్ని కల్గిస్తోందని సాన్వి శ్రీ తల్లిదండ్రులు, మ్యూజిక్ గురు డా. వెంకట్, డా. మనోజ్ఞు వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు.

## శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో కార్పొరేటర్ రాగం యాదవ్ కుటుంబ సభ్యులు





కొండాపూర్,మేజర్ న్యూస్ : శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిపించారు. ఈ కల్యాణ మహోత్సవానికి శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.డివిజన్ పరిధిలోని హుడాట్రేడ్ సెంటర్ లోని రామాలయం, ఎంఐజి,పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ్ నగర్, బావునగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో నిర్వహించిన కల్యాణోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు అనిరుద్ యాదవ్,జాగృతి సీతరాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్బంగా రాగం కుటుంబ సభ్యులు ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కళ్యాణమ హోత్సవంలో సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పవన్, మహేష్, వురం విష్ణు వర్ధన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజ్ కుమార్, విజయ్, మహేందర్ సింగ్, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయ కమిటీ మెంబర్స్, తదితర ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి శోభయాత్ర

**మొదటి పేజీ తరువాయి :**భాగస్వామ్యం అయ్యారు. ఈ శోభయాత్ర ఆకాష్‌పురినుంచి ప్రారంభం అయి మంగళ్‌హాట్,పురానాపూల్ గాంధీ చౌరస్తా,జుమ్మెరాత్‌బజార్, చుడిబజార్,బేగంబజార్ క్షత్రీ,స్వస్తిక్ మిర్చి,సిద్దిఅంబర్‌బజార్, గౌలిగూడ,పుత్లీబౌలి,సుల్తాన్‌బజార్‌నుంచి హనుమాన్ టెక్డీ రాయల్ టాకీస్‌లోని హనుమాన్ వ్యాయామశాలకు భారీ ర్యాలీ చేరుకుంది. శోభయాత్ర సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పర్యవేక్షణలో నగర అదనపు సి.పి. విక్రమ్ సింగ్ మాన్,ట్రాఫిక్ నగర జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్, డి.సి.పి.లు బి. బాలస్వామి,జి. చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు మహేష్,నాగం రవీందర్,ఎన్. రవి,శ్రీనివాసాచారిలు,ఎస్.ఐ.లు, ఏ.ఎస్.ఐ.లు, హెచ్.సి.లు,పి.సి.లు,నగర ఆర్మ్‌డ్ పోలీసులు,నగర టాస్క్‌ఫోర్స్ ,ట్రాఫిక్,సి.సి.ఎస్.,సైబర్ క్రైమ్,స్పెషల్ బ్రాంచ్,ఇంటెలిజెన్స్,షీ టీమ్ పోలీసులుకూడ శోభయాత్రలో పాల్గొని,శాంతిభద్రతలను పర్యవేక్షించి,బందోబస్తును చేపట్టారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం





**మొదటి పేజీ తరువాయి :** సహకారంతో 2017లో పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలోనే అతిపెద్ద రామాలయంగా అతి పురాతన దేవాలయం కూకట్ పల్లి రామాలయం నిలిచిందని అన్నారు. ఇక్కడ ప్రత్యేకత సీతారామ, భరత శత్రుజ్ఞ సమేతంగా కొలువై ఉన్నారని అన్నారు.. కోరిన కోరికలు తీర్చే ఆ రామయ్యను ప్రతినిత్యం వందల మంది భక్తులు దర్శించుకుంటున్నారని తెలియజేశారు. దేవాలయాలు బాగుంటే ఊరు బాగుంటుందని.. ఊరు బాగుంటే ప్రజలు బాగుంటారని ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ దంపతులు, మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు, ఆలయ చైర్మన్ తులసిరావు దంపతులు.. ఆలయ అధికారులు, అర్చక వేదపండితులు, పలువురు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# వెంగళరావునగర్‌లో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక



వెంగళరావునగర్ కాలనీలోని శ్రీ సాయిరాం సంస్థాన్ దేవాలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలో పాల్గొన్న ఆలయ చైర్మన్ సూర్యప్రకాష్, హైమావతి దంపతులు, హానరేబుల్ చైర్మన్ దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, శోభ దంపతులు, కార్యదర్శి రఘురాములు జయంతి దంపతులు, సుందర రామిరెడ్డి పద్మ దంపతులు, పంపాపతిరెడ్డి లత దంపతులు, సుహాసిని, వెంగళరావునగర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిలకల వెంకటేశ్వరరావు, ధనుంజయరెడ్డి, ఎం.ముత్తయ్య, అర్జున్, భాస్కర్, శశికళ, సీహెచ్.శివకుమార్, బాలమణి, తిరుమలేశ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్**

## జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి : పిట్టల బ్రదర్స్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ వంటి మహా నీయుల అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కాంగ్రెస్ నేతలు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజులు అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ 137 డివిజన్ పరిధిలోని డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హాలకు వారు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పిట్టల బ్రదర్స్ మాట్లాడుతూ...మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం దళితులు, ఇతర వర్గాలు కోసం పార్లమెంట్ లో కృషి చేసి చరిత్రలో నిలిచి పోయారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని, వారిని స్మరించుకోవడం, వారి ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండు రంగాచారి, బాలాజీ నేత, మధు, అనిల్ వంశీ, సందీప్, నరేందర్, కృష్ణ, అర్వ రాజు, చంద్ర కాంత్, సూర్యప్రతాప్, పీఎన్ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం...





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజ న్ పరిధిలోని హనుమాన్ నగర్ లో శ్రీ రామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారా ముల దైవ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.కల్యాణ వేడుక ప్రాంగణమం తా సీతారాముల నామస్మరణతో మార్మోగిం ది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యనంద్ రావు , ఉష శ్రీ, ఆదినారాయణ ముదిరాజ్,సంతోష్ గుప్తా, వంశీ ముదిరాజ్, గౌలీకర్ శైలేంధర్ తదితరు లు పాల్గొన్నారు.వసంతపురి కాలనీలో...ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసం తపురి కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. సీతారాముల కల్యాణం అనంతరం నిర్వాహకులు, భక్తుల కు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,సోమయాజులు, వెంకటేష్, గోపీ,నరేష్,లక్ష్మణ్,రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ రామ నవమి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్, కుత్బుల్లాపూర్ సర్కిల్ సూరారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీ సీతా రామ చంద్ర స్వామి కల్యాణ మహెూత్సవం కాలనీ వాసులంతా కలసి కోలాహలంగా మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి స్వామి వారికి పట్టు ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు, పూజారుల వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం న భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ హౌసింగ్, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ స్వామివారి కళ్యాణోత్సావంలో భక్తులందరూ పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## రెయిన్బో విస్టాలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



కూకట్ పల్లి,మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని రెయిన్బో విస్టా గేటెడ్ కమ్యూనిటీలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముడి కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గేటెడ్ కమ్యూనిటీ లో ఉన్న అందరూ ఒక్కచోట చేరి లక్ష్మణ సమేత సీతారామస్వామి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను ప్రజలకు పంపిణీ చేశారు. కూకట్ పల్లిలో ఎక్కువ శాతం గేటెడ్ కమ్యూనిటీ పరంగా అంగరంగ వైభవంగా అన్ని పండుగలను ఒక్కతాటిపైకి వచ్చి జరుపుకుంటామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి మాటను జవదాటకుండా పితృ వాక్య పరిపాలన ముఖ్యమని పాటించిన గొప్ప ధర్మవత వాది శ్రీరామచంద్రుడు అని వారు తెలిపారు. ధర్మం ఎక్కడ ఉంటే అక్కడ శ్రీరాములు కొలువై ఉంటారని వారు తెలియజేశారు.

## ఘనంగా...శ్రీరామనవమి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ హజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.రామకృష్ణ, శ్రీని వాస్ గౌడ్, రాజలింగం, శ్రీరాములు, శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, రవి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : కేఎం ప్రతాప్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించినటువంటి శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. యం. ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లా డుతూ, శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు.

## శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయ వైభవంగా సీతారామ కళ్యాణం వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని శ్రీ శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. మహోత్సవంలో స్థానికులు మోహన్ ముదిరాజ్, ఏకాంత్ గౌడ్ స్వామి వారి కళ్యాణం లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్, ఆలయ అధ్యక్షులు వినయ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్, శ్రవణ్, మహేష్ గౌడ్, ఆలయ అర్చకులు నరేష్ పంతులు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE : R.R.DISTRICT AT LB NAGAR**
O.S.NO: 207 OF 2025
Between:
Thadishetti Bhaskar & Others ... Plaintiffs
AND
The Tahsildar, Saroor Nagar Mandal & Another ... Defendants
**NOTICE**
TO, All Concerned ... Defendant No:2
That the plaintiffs had filed the above suit for Declaration praying this Hon'ble Court to declare them as the Legal heirs of Late Thadisheeti Chidambaraiah who died on 02/05/2020 and Late Smt T. Sugunamma who died on 22/05/2019. The Plaintiffs further submits that they are the only the legal heirs of Late Thadisheeti Chidambaraiah and Late Smt T. Sugunamma, vide Suit Schedule A & B Properties as follows:
**SUIT SCHEDULE (A) PROPERTY**
All that part and parcel of Plot bearing No.25 admeasuring 240 Sq.Yards or 200.66 Sq Meters in Sy.No31/2, Ward No:7, Block No:2 of Saraswathi Nagar, situated at Bairamalguda Village, Saroor Nagar Revenue Mandal, Ranga Reddy District under LB Nagar Municipality and bounded by : NORTH: Plot No:24 SOUTH Plot No:26 EAST 30' Wide Road WEST Plot No:34.
**SUIT SCHEDULE (B) PROPERTY**
All that part and parcel of Plot bearing No.37 admeasuring 180 Sq.Yards or 150.50.Sq Meters in Sy.No31/2, Ward No:7, Block No:2 of Saraswathi Nagar, situated at Bairamalguda Village, Saroor Nagar Revenue Mandal, Ranga Reddy District under LB Nagar Municipality and bounded by : NORTH Plot No:22, SOUTH 40' Wide Road EAST Plot No:36 WEST Plot No: 37 West Part.
The above suit is posted to date: 23/04/2025. If anybody is having any objections, interest or claim may appear before the Hon'ble court on: 23/04/2025 at 10.30 AM by person or through an Advocate, failing which the case will be decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
**Sd/- N. SANTHOSH KUMAR,** Advocate
Off: Plot No: 20, Durga Nagar colony, Phase-2, Injapur Village, Turkayamjal Municipality, Ranga Reddy District. Cell No: 9848933543

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO. 1434 OF 2025
BETWEEN:
SIRIMALLE VIJAYA REKHA And others ...PLAINTIFFS
AND
THE TAHSILDAR And Another ...DEFENDANTS
To
D-2 ALL CONCERNED
NOTICE
Please take notice that the Plaintiffs had filed the above Suit seeking to declare them as the Legal Heirs of Late Sirimalle Chakrapani and Sirimalle Lalitha. The Hon'ble Court had posted the above Suit on 29.04.2025 to receive objections from the persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble X Junior Civil Judge, City Civil Courts, Hyderabad on 29.04.2025 at 10:30 AM either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- S.ARVIND REDDY,
VEERA SHIVA KUMAR
ADVOCATE
#3-6-286/C/F2/718, RKS Apartments,
Hyderguda,Himayatnagar,
Hyderabad. Phone: 9966552328

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CCC, AT: HYDERABAD
S.O.P.No: 25 OF 2025
Between:
Bojja Veera Sai Yogesh & another .... Petitioners
A N D
Branch Manager, Indian Bank & All concern ...Respondents
To
All concern ...Res/Defendant
Take notice/summons that the above named petitioners has instituted the above succession O.P for declaration of the petitioners as successors of Late Bojja Lavanya as to succeed the savings bank account of the deceased against you. You are hereby summoned to appear before this Hon'ble court in person or your advocate on 01-05-2025 at 10.30 am. In default of your appearance on the day afore mentioned, the S.O.P will be heard and determined in your absence.
"By order of the Court"
G.SRINIVAS
K.VIJAY KUMAR
Advocates

# శ్రీరామనవమి వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి
# హృదయపూర్వక కృతజ్ఞతలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి లో రామాలయం వద్ద జరిగిన శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు దాదావు 20 రోజుల నుంచి నవమీ వేడుకలకు సంబంధించి అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన వేడుకలు అత్యంత క్రమశిక్షణగా ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి విభాగంలో సహకరించిన అధికారులకు ఆలయ సిబ్బంది , బ్రాహ్మణులకు ప్రజలకు కృా ఎతజ్ఞతలు తెలిపారు.. ముఖ్యంగా.. శాంతి భద్రతల విషయంలో పోలీసు శాఖ అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు.. జిహెచ్ఎంసి... స్వచ్ఛందంగా వచ్చి తమ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రజలకు మంచినీరు, భోజన వడ్డింవు కార్యక్రమంలో పాల్గొన్న వారికి.. ఆలయ అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు.. వేద పండితులకు..అన్ని విభాగాల అధికారులకు పేరుపేరునా హృా ఎదయపూర్వక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. అంతా కూడా భక్తి పార్వస్యంతో ఆ దేవుడికి సేవ చేసిన భాగ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకున్నారని అన్నారు.. అందరినీ ఆ సీతారాములు చల్లగా చూసి వారి వారి వృాఎత్తుల్లో, చదువుల్లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు...

# శ్రీరామ నవమికి ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిస్తుంది
## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్





సనత్ నగర్,మేజర్ న్యూస్: శ్రీరామ నవమికి ప్రతి ఊరిలో,ప్రతి వీధిలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిస్తుందని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య సీతారాముల కల్యాణం జరిపించి తమ ఇంటి శుభకార్యం జరిపించినంత ఆనందంగా తన్మయత్వానికి లోనవుతారన్నారు.రాములవారికి భారతీయులకు ఉన్న అనుబ ంధం అటువంటిదని పేర్కొ న్నారు.ఆదివారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని సనత్ నగర్, అమీర్ పేట డివిజనుల్లో జరిగిన సీతారామ కల్యాణోత్స వాలకు ఆయన హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిం చిన సేవల్లో భాగస్వాముల య్యారు. పండితుల వేదాశీర్వ చనాలను స్వీకరించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజలంతా ఎంతో ఆనంద ంగా జరువుకునే పండుగ శ్రీరామ నవమి అన్నారు.ఈ ఏడాది కూడా కన్నుల పండువగా ఉత్సవాలు జరుగుతు న్నాయ న్నారు.సీతారాములవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఎమ్మెల్యేతోపాటు సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,ఇరు డివిజనుల బిఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, హన్మంత రావు, నాయకులు సంతోష్ మణికుమార్,దాడి ప్రవీణ్ రెడ్డి,కూతురు నర్సింహ,బలరాం,బాబా,కరుణాకర్ రెడ్డి, పియూష్ గుప్తా,భూపాల్ రెడ్డి,జెక్ కాలనీ ప్రతినిధులు సుబ్బరాజు, సురేశ్ గౌడ్ తదితరులున్నారు.

# శేరిలింగంపల్లిలో కన్నుల పండువలా సీతారాముల కళ్యాణం

- పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ప్రజలందరిపైన శ్రీరాముడి కృప ఉండాలి







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శ్రీరామ నవమి పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ లలోని ప్రాంతాలలో వైభవోపేతంగా నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల్లో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లలు ,బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులతో కలిసి స్థానిక శాసన సభ్యులు ఆరెకపూడి హాజరయ్యారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ , పాపిరెడ్డి కాలనీ ,సురభి కాలనీ ,దూబే కాలనీ,మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల, ఆర్ డి బి కోకనట్ అపార్ట్మెంట్స్,చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ లో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో, ఫ్రెండ్స్ కాలనీ లో గల సాయి కీర్తి ఎస్టేట్స్ అపార్ట్మెంట్స్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ ,హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్పేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నవోదయ కాలనీ, సాయి వైభవ్ కాలనీ కల్యాణోత్సవంలో హాజరయ్యారు.ముందుగా శాసన సభ్యులు గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా. శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం.వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము.రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, శర్మ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లం నాయుడు, హర్ష, ప్రదీప్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 'రాములోరి కల్యాణం'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శ్రీ రామ నవమి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఎస్ పీ నగర్, రామ్ మందిర్, విష్ణుపురి ఎక్సటెన్షన్, హరిజన్ బస్తీ, ఓల్డ్ నేరెడ్మెట్, కేశవ్ నగర్ కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణానికి డివిజన్ మాజీ కార్పొరేటర్లు ఎన్.జగధీష్ గౌడ్, ఎన్.మంజుల జగధీష్ గౌడ్ దంపతులు హజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు. భక్తులకు శ్రీరామనవమి శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు వారిరువురిని శాలువా లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రావు, జనార్ధన్,రాములు, నవీన్, కోటేశ్వర, శ్రీకాంత్,కుమారి,వసంత,భారతి తదితరులు పాల్గొన్నారు.

# వేడుక



బంజారాహిల్స్, మేజర్ న్యూస్: బంజారాహిల్స్ దేవరకొండ బస్తీలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా బంజారాహిల్స్ రోడ్ నెం.5 లోని దేవరకొండ బస్తీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ దివ్య వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని అనుభవించారు. శ్రీరాముల కల్యాణ ఘట్టాలు మంగళవాయిద్యాలతో, జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. ఆలయ కమిటీ సభ్యుల సమర్పణతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది

## వాయుశక్తి నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కన్నుల పండువ గా సీతరాముల కల్యాణం

### ఆలయ చైర్మన్ కుడికాల ప్రేమ్‌కిషోర్ ఆధ్వర్యంలో అన్నదానం



దమ్మాయిగుడ, మేజర్‌న్యూస్ః దమ్మాయిగుడ మున్సిపల్‌లోని వాయుశక్తి నగర్‌లోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి సహిత శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సీతరాముల కల్యాణం కన్నుల పండువ గా జరిగింది. పండితులు వేదమంత్రోచ్చరణల మధ్య సీతరాముల విగ్రహలకు ప్రత్యేక పూజలు చేసి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈకల్యాణ మహోత్సవాన్ని భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి తిలకించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కుడికాల ప్రేమ్ కిషోర్‌నేత ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు జాగ్రత్తలు తీసుకున్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా సీతారామ కళ్యాణోత్సవం వేడుకలు

## శ్రీరామనవమి వేడుకల్లో దేవాలయ చైర్మన్, మాజీ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు రాము పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ వైస్ ఛైర్మెన్ రాజ్ మోహన్ రెడ్డి, శ్రీ సీతారాముల స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకల్లో స్వామి వారికీ అమ్మవారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించి ప్రత్యేక పూజలు పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో కష్టాలు త్యాగాలు కోర్చిన శ్రీ సీతారాముల పవిత్ర బంధం ఆజరామరమైనదని అన్నారు. సత్య ధర్మ పాలనకు, నేటి భావి తరాలకు ఆదర్శనీయుడని, శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్ ,బొర్రా దేవి చందు ముదిరాజ్, మేకల వెంకటేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, గ్రామ పెద్దలు లీడర్ నర్సింహా రెడ్డి దంపతులు, ప్రమీల సాయిలు యాదవ్, కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి దంపతులు, కోలన్ గోపాల్ రెడ్డి, సురెందర్ రెడ్డి, రుక్మా రెడ్డి, నగేష్ చారీ, జనార్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు బైండ్ల నగేష్, నాగరాజ్ యాదవ్, టేకుల సుధాకర్ రెడ్డి, కోలన్ లక్ష్మణ్ రెడ్డి, ప్రవీణ్, తల్లారి సాయి, ఆలయ ధర్మకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### ఇండస్ వన్ సిటీలో వైభవంగా సీతారామ కళ్యాణం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి కాలనీ ఇండస్ వన్ సిటీ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు లక్ష్మణ సమేత సీత రామ కళ్యాణం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సీతారాములవారికి మంగళ స్నానాలు నిర్వహించి అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం భక్తి గీతాలతో కల్యాణ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని రాములవారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఏర్పాటుచేసిన సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇండస్ వన్ సిటీలో కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగను అందరం కలిసికట్టుగా జరుపుకుంటామని తెలిపారు. శ్రీరామచంద్రుడు అంటేనే ధర్మానికి ప్రతి కానీ ఎంత క్లిష్ట పరిస్థితుల్లో అయినా



ధర్మాన్ని పాటిస్తే అది మనల్ని కాపాడుతుంది అని నమ్మకంతో నేటికీ ప్రజలందరూ ముందుకు వెళ్తున్నారని వారు తెలిపారు. శ్రీరామచంద్రుడి ఆశీస్సులు కృప ప్రతి ఒక్కరి పైన ఉండాలని వారు ఆకాంక్షించారు.

# సీతారాముల కళ్యాణం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉప్పర్ గూడా లో శ్రీ రామ భక్త సమాజం సభ్యుల అద్వర్యం పెద్దఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు.రామ భక్త సమాజం సభ్యులు ప్రమోద్ కుమార్,పెద్ది యాదవ్,రాహుల్ కిషోర్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,వంశీ యాదవ్,ప్రవీణ్ యాదవ్,చిన్ని యాదవ్,రాజ్ పాల్ యాదవ్,శరన్ యాదవ్ లో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రీరామనవమి పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ పరిధి లోని సాయిబాబానగర్ లోని సాయిబాబా ఆలయంలో, భవాని నగర్ లో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి ఆశీర్వాదం తీసుకుని, భక్తులకు శ్రీరామనవమి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయ కులు మేకల రాముయాదవ్, డివిజన్ నాయ కులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ గార్డెన్, పలు కాలనీలలో, బస్తీలలో శ్రీరామనవమి సందర్భంగా సంక్షేమ సంఘం నిర్వహించినటువంటి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల, బస్తీల, సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



శ్రీ రా మ న వ మి పర్వదినాన్ని పురస్కరించుకొని కర్మన్ ఘాట్ లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ, చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ స్వా మి వా రి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ కళ్యాణంను తిలకించి వేద పండితుల ఆశీర్వాదం అందుకున్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# ఆర్టిఫిషియల్ లింబ్‌తో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దివ్యాంగులకు నారాయణ సేవ సంస్థాన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఆర్టిఫిషియల్ లింబ్ తో దివ్యాంగుల మానసిక, ఆత్మస్థైర్యం పెంపొంది, వికలాంగులనే భావన తొలిగిపోతుందని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో చంపాపేటలోని మినర్వ గార్డెన్ లో ఆదివారం ఉచిత ఆపరేషన్ ఎంపిక, కృత్రిమ అవయవాలు, కాలిఫర్ కొలత శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య

అతిథిగా తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల కోసం నారాయణ్ సేవా సంస్థాన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రమాదాలు, అనారోగ్యం, పోలియో కారణంగానో వికలాంగులుగా మారిన వారిని కలవడం తనను తీవ్రంగా కదిలించిందన్నారు. ఈ వికలాంగులకు సహాయం చేయడం, వారిని స్వావలంబనగా మార్చడం ఒక అద్భుతమైన సేవ అన్నారు. శిబిరంలో దాదాపు 1200 మంది వికలాంగులు నమోదు చేసుకున్నారు. ఎంపిక చేయబడిన వ్యక్తులందరూ దాదాపు రెండు నెలల్లో అధిక-నాణ్యత మాడ్యులర్ కృత్రిమ ఆవయవాలను అందుకుంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో సంస్థాన్ డైరెక్టర్, దేవేంద్ర చౌబిసా, ట్రస్టీ ప్రభాకర్ సంస్థాన్ పీఆర్ఓ భగవాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మెరీనా స్కైస్ గేటెడ్‌లో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణ మహోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఉన్న గేటెడ్ కమ్యూనిటీలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని మెరీనా స్కైస్ గేటెడ్ కమ్యూనిటీలో సీతారామ స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య లక్ష్మణ సమేత సీతారామచంద్రమూర్తి కళ్యాణం అట్టహాసంగా నిర్వహించారు. గేటెడ్ కమ్యూనిటీ వాసులు కళ్యాణ అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను కమ్యూనిటీలో ఉన్న ప్రజలందరికీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కమ్యూనిటీలో ప్రతి పండుగను తామందరం కలిసికట్టుగా జరుపుకుంటామని ఇలానే కలిసిమెలిసి ఉంటామని వెల్లడించారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహించామని వారు తెలియజేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా జైశ్రీరామ్ జెండాల పంపిణీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా హిందూ సనాతన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముని జెండాలను నిజాంపేటలోని బండారి లేఔట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సనాతన ధర్మసేన సభ్యులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలని అన్నారు. మన హిందూ సనాతన ధర్మాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రతి ఒక్క హిందువు తమ ఇంటి పైన శ్రీరాముని జెండా ఎగర వెయ్యాలని ఉద్దేశంతో శ్రీరాముని జెండాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్ గుప్తా, సచిన్, కూన ప్రసాద్, సుమన్, రమణ, వివిధ హిందూ బంధువులు కాలనీవాసులు భక్తులు



శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో వివిధ ఆలయాలలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ఆధ్వ ర్యంలో ఆదివారం బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మల్కాజిగిరి చౌరస్తా, ఆర్ కె నగర్, శివపురి, కృాఎపా కాంప్లెక్స్,ఓల్డ్ నేరేడ్ మెట్ తదితర ప్రాంతాల్లో బీజేపీ జెండాను ఆయన, పార్టీ శ్రేణులతో కలిసి ఎగుర వేశారు. అనంతరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ పాలన లో భారత దేశం మరింత బలోపేతమై ప్రపంచంలోని అగ్రరాజ్యాలకు ధీటుగా నిలుస్తుంద న్నారు. కాశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డు చట్టంతో పేద ముస్లింల కళ్ళలో ఆనందం కనిపిస్తోందని ఆయన తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల అభివృాఎద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. యూనిఫామ్ సివిల్ కోడ్ ద్వారానే దేశంలో సాంస్కృాఎతిక సమానత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రియతం రామకృాఎష్ణ, డాక్టర్ నర్సింహా గౌడ్, సోమా శ్రీని వాస్, బక్క నాగరాజు, శివానంద్, వినోభ నందు, వేణుయాదవ్, వెంకటేష్, మురళీ, శ్రీకాంత్, మహేందర్, నాని, రవి, నర్సింహా, ఆవుల వినోద్ యాదవ్, సతీష్, రమేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్‌లో కన్నుల పండుగగా రాములోరి కల్యాణం

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం

## రాములోరికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్, శ్రీరామనవమి పర్వదినంను పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి వారికి కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, ఈవో సత్యనారాయణ తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. శ్రీ సీతారాముల వారి కృాఎపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృాఎపా ప్రజలందరి పై ఉంటుంది అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రావు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాతావాహన కాలనీలో వైభవంగా సీతారాముల కల్యాణం

## భారీ సంఖ్యలో పాల్గొన్న కాలనీ వాసులు, ఘనంగా శోభాయాత్ర





హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీరామ నవమి సందర్భంగా ఆది దంపతులు సీతారాముల కల్యాణం ఆదివారం ఎల్బీనగర్ పరిధిలోని శాతవాహన నగర్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతమ్మ తరవున ఇంగువ కృాఎష్ణ ప్రసాద్, అరుంధతి దంపతులు, శ్రీరాముడి తరవున పర్వతాల చంద్రశేఖర్రెడ్డి, సులోచన దంపతులు కల్యాణ తంతు నిర్వహించారు. శాతావాహన నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కల్యాణ మహోత్సవ నిర్వాహకులు ఎన్. జగదీశ్ రెడ్డి, ఆర్వై. భరత్కాంత్రెడ్డి ఆధ్వర్యంలో రామయ్య కు భద్రాద్రి నుంచి తెప్పించిన ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు, తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గత ఏడాది నుంచి శాత వాహన నగర్ లో సీతారాముల కల్యాణం ఎంతో వైభవంగా జరిపిస్తున్నామని చెప్పారు. ముందు ముందు ఇంకా ఘనంగా నిర్వహిస్తామని వారు చెప్పారు. సాయంత్రం సీతారాముల శోభాయాత్ర శాతవాహన నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ సమితి సభ్యులు టి. కరుణాకర్రెడ్డి, ఎన్.నరసింహరాజు, వి. శ్రీకాంత్రెడ్డి, కె. సంతోష్కుమార్, ఎస్. రవికుమార్, ఎన్. శ్రీధర్రాజు, ఇవి.రమణాచారి, ఎ. సుధాకర్రెడ్డి, ఎస్. శశిధర్రాజు, ఆర్ ఆది నారాయణ రాజు, ఎం. లక్ష్మణ్రెడ్డి తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# శాతావాహన కాలనీలో వైభవంగా సీతారాముల కల్యాణం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీరామ నవమి సందర్భంగా ఆది దంపతులు సీతారాముల కల్యాణం ఆదివారం ఎల్బీనగర్ పరిధిలోని శాతవాహన నగర్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతమ్మ తరవున శ్రీ ఇంగువ కృాఎష్ణ ప్రసాద్, అరుంధతి దంపతులు, శ్రీరాముడి తరవున శ్రీ పర్వతాల చంద్రశేఖర్రెడ్డి, సులోచన దంపతులు కల్యాణ తంతు నిర్వహించారు. శాతావాహన నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కల్యాణ మహోత్సవ నిర్వాహకులు ఎన్. జగదీశ్ రెడ్డి, ఆర్వై. భరత్కాంత్రెడ్డి ఆధ్వర్యంలో రామయ్యకు భద్రాద్రి నుంచి తెప్పించిన ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు, తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గత ఏడాది నుంచి శాత వాహన నగర్ లో సీతారాముల కల్యాణం ఎంతో వైభవంగా జరిపిస్తున్నామని చెప్పారు. ముందు ముందు ఇంకా ఘనంగా నిర్వహిస్తామని వారు చెప్పారు. సాయంత్రం సీతారాముల శోభాయాత్ర శాతవాహన నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ సమితి సభ్యులు టి. కరుణాకర్రెడ్డి, ఎన్. నరసింహరాజు, వి. శ్రీకాంత్రెడ్డి, కె. సంతోష్కుమార్, ఎస్. రవికుమార్, ఎన్. శ్రీధర్రాజు, ఇవి.రమణాచారి, ఎ. సుధాకర్రెడ్డి, ఎస్. శశిధర్రాజు, ఆర్ ఆది నారాయణ రాజు, ఎం. లక్ష్మణ్రెడ్డి తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హిమాయత్ నగర్‌లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

★ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని హిమాయత్ నగర్ డివిజన్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కే నర్సింగ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.. పేదల పార్టీ బిజెపి అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే పార్టీగా కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృాఎద్ధికి చిరునామాగా ప్రపంచంలో నిలిచిందని కొనియాడారు. ఏడున్నర దశాబ్దాలుగా పరిష్కారము కానీ ఎన్నో మొండి బిల్లులు నరేంద్ర మోడీ దార్శికత్వంలో చేదింపబడ్డాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరస విజయాలతో అప్రతిహతంగా ముందుకు పోతున్న బిజెపి, 2029 లో అధికారం చేపట్టబోతుందని నొక్కి చెప్పారు.దీని కోసం కార్యకర్తలు అవిశ్రాంతంగా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని హితోపదేశం చేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ... చింతల రామచంద్రరెడ్డి నాయకత్వంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జండా ఎగరవేస్తామని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృాఎద్ధి అంతా బిజెపి దే అన్నారు. చింతల రామచంద్రరెడ్డి లేని లోటు నియోజకవర్గంలో ప్రత్యక్షంగా కనపడుతుందని అన్నారు. డివిజన్ నాయకులు ,కార్యకర్తలు కలిసి ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేస్తామని ఆయన పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సందీప్ సాయి, ఖైరతాబాద్ కన్వీనర్ వెంకటస్వామి, ఓబీసీ మోర్చా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ,ఎస్సీ మోర్చా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, జాయింట్ కన్వీనర్ నరహరి, డివిజన్ ముఖ్య నాయకులు, మహిళా నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రీరామనవమి పురస్కరించుకుని ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరిగాయి. డివిజన్ పరిధిలోని పలు ఆలయాలు, కాలనీలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్ళు, కల్యాణ వేదికలను పచ్చటి మావితోరణాలు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఈ వేడుకకు మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు ముఖ్య అతిథిగా హజ రై, భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయా కాలనీలలో కార్పొరేట ర్ దంపతులు సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.పలు ప్రాంతాల్లో ఆమె పానకం, వడపప్పు ప్రసాదం పంపిణీ చేశారు.



## సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడు : సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి,మేజర్ న్యూస్: శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని, రాముని సుగుణాలు, అచరణీయం, అనుసరణీయం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది అని అన్నారు. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భౌరంపేట్‌లో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు...

### వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి (భౌరమ్మ గుడి) దేవాలయంలో శ్రీ సీతా రాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం చేసి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. భౌరంపేట్ లో భౌరమ్మ గుడి, పలు కాలనీలలో జరిగిన శ్రీ సీతా రామ కల్యాణ ఉత్సవాలకు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరాముని కల్యాణ మహోత్సవం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీల అధ్యక్షులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీరామనవమి వేడుకలు హిమాయత్ నగర్ డివిజన్లో నయనానందంగా జరిగాయి. పలు ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ను కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి, జి రామన్ గౌడ్ లు ఘనంగా జరిపించారు. అనంత కోటి భక్తజన సముదాయం అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కళ్యాణంలో పాల్గొని సీతారాముల వివాహాన్ని తిలకించారు. రామనామంతో వీధులన్నీ పరవశించిపోయాయి. రామభక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నవమి వేడుకలను ఆనంద భరితంగా జరిపించారు. సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్.. శ్రీరాముల వారి కళ్యాణాన్ని ముందుండి జరిపించారు. ప్రతి ఏటా జరిగే రాముల వారి కళ్యాణం ప్రజల మనసుల్లో మరుపురాని ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు. తండ్రి మాట జవదాటని పాలకుడుగా రాముడు ఏలిన రామ రాజ్యం నేటి పాలకులకు ఆదర్శం కావాలన్నారు. పెద్దలపట్ల గౌరవం, రాజ్యం పట్ల భక్తి రాముడును చూసి నేర్చుకోవాలని హితోపదేశం చేశారు. సీతమ్మ పతిభక్తి ప్రస్తుత యువతులకు మార్గదర్శకం కావాలని కార్పొరేటర్ కోరారు. ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద ప్రసాద పంపిణీ జరిపారు. పలువురు ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ దంపతులను సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్, జైస్వాల్, సాయి, అభిషేక్ ,జగదీష్ ,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు

# పద్య వైభవం.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పద్య సారస్వత పీఠం ఆధ్వర్యంలో అవుసుల భానుప్రకాశ్ సంపాదకత్వంలో వెలువరించిన ‘పద్య వైభవం’ సంకలన ఆవిష్కరణోత్సవం కన్నులపండుగగా జరిగింది. స్థానిక అశోక్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి హాజరై ఆధునిక కాలంలో పద్యాన్ని ఆదరించవలసిన అవసరం ఉందని, పద్యాన్ని బ్రతికిస్తే భాష సజీవంగా ఉంటుందని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆచార్య టి. గౌరీశంకర్ మాట్లాడుతూ పద్యసారస్వత పీఠం ద్వారా ఈనాడు ఆవిష్కృతమైన పద్యవైభవం అనే ఈ పద్యకవితా సంకలనం ఒక విశిష్టమైనది విలక్షణమైనది. పద్య సేద్యం చేస్తున్న లబ్ధప్రతిష్టులైన వర్ధిష్ణువులైన 185 మంది కవుల పద్యపంచరత్నాలతో కూడిన దీనిలోని కవితలన్నీ తెలుగుపద్యం ప్రాభవ వైభవాలను తెలిపేవి. ప్రతి కవీ ఎన్నుకున్న ఒకే ఛందంలో వ్రాయడం విశేషమైనదని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన అవుసుల భానుప్రకాశ్ మాట్లాడుతూ పద్య సారస్వతపీఠం ఏ కార్యక్రమం చేపట్టినా అది పద్యానికి అపూర్వమయిన కీర్తిని తీసుకొస్తుందని తెలిపారు. పద్య సారస్వత పీఠం కొత్తతరానికీ, పిల్లలకూ పద్యాన్ని చేరువచేయడానికీ, అవధాన వికాసానికీ కృషి చేస్తుందని అన్నారు. ఆచార్య ఫణీంద్ర ఈ గ్రంథ సమీక్ష చేస్తూ ఇందులో పాల్గొన్న కవులు ఒక్కొక్కరూ ఒకే ఛందస్సులో వ్రాసినా గ్రంథం ఛందోవైవిధ్యంతో అలరారిందని అంటూ పద్యాలలోని విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వి. మృత్యుంజయశర్మ, రంగాచారి, ఎం.దత్తాత్రేయశర్మ, సి. విజయకుమార్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ గ్రంథానికి పద్యాలు వ్రాసిన కవులందరినీ పీఠం నిర్వాహకులు సత్కరించారు.



శ్రీ రామ నవమి సందర్భంగా కౌసల్య కాలనీ సూర్య గ్లోబల్ స్కూల్, సాయి నగర్ బాచుపల్లి కెకెఎమ్-5 పూజిత ఎన్‌క్లేవ్ లో సీతారాముల కల్యాణ మహోత్సవంలో 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముధిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారణాసి రామ్ కాలనీ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ దుర్గా నగర్ కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి ,చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు యాదిరెడ్డి, వంగ జగన్ రెడ్డి, వెంకటేష్ ,భూపాల్ రెడ్డి, కసిరెడ్డి, శేఖర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని శ్రీ వెంకట శివ రామాలయ ఆలయ ధర్మకర్త 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆయనకు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# శ్రీ రాముడు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## శ్రీ రాముడి లాగా సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : శ్రీ సీత రాముళ్ళ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆదివారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్ లోని భజన సమాజం లాలాపేట , సిరిపురి కాలనీ, హనుమాన్ నగర, చిలకలగూడ లోని చింతబవి శ్రీ సీతారామ ఆంజనేయ సాయిబాబా శివాలయం లో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాలలో పాల్గొని డిప్యూటీ మేయర్ దంపతులు శ్రీలత శోభన్ రెడ్డి మరియు టీ టీ యు సీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం లాలాపేట లోని శ్రీ సీత రామాంజనేయ భజన సమాజం వద్ద మాజీగా ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ధర్మానికి, నీతికి,విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడు అని అన్నారు, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ రాముడి లాగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశం అబ్బురపడేలా పాలన కొనసాగిస్తూ దశాబ్దాల సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ జగదాబి రాముడి అనుగ్రహం తో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, రాజు, పోచయ్య , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి రోడ్లు బాగు చేయించాలి

- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్
- పన్నులు వసూళ్లు మీకు..గుంతల రోడ్లు ప్రజలకా..?
- మారుతీనగర్ లో కార్పొరేటర్ ధర్నా, నిరసన ర్యాలీ
- బీజేపీ కార్పొరేటర్ ధర్నాకు..బీఆర్ఎస్ ఎమ్మెల్యే 'మర్రి' మద్దతు
- రోడ్‌పై మొక్కలు నాటి నిరసన తెలిపిన ఎమ్మెల్యే,కార్పొరేటర్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: "పన్నులు వసూళ్లు మీకు.., కంకర తేలిన, గుంతల రోడ్లు ప్రజలకా..? మౌలాలిలో ఈ రోడ్లు చూడండి...జరా...బాగు చేయండి సారూ..." అంటూ మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జీహెచ్ఎంసీ మేయర్, అధికారు లకు మొర పెట్టుకున్నారు. శనివారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారుతీనగర్ లో బీజేపీ నాయ కులు ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. వెంక టేశ్వర నగర్ నుంచి ఈస్ట్ మారుతీనగర్ ఫ్లోరా హెూటల్ వరకు ప్ల కార్డులు చేతబూని, బిగ్గరగా నినాదాలు చేస్తూ కార్పొరేటర్, బీజేపీ నాయకులతో కలిసి ర్యాలీ చేపట్టారు. 'నరకానికి దారులు... మౌలాలి రహదారులు...' అంటూ కార్పొరేటర్ రోడ్ల సమస్యలను ఎలుగెత్తారు. రోడ్ల సమస్యపై స్వయంగా కార్పొరేటర్ ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించడంతో ఆ సమ యంలో అదే రోడ్ మార్గంలో వెళుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన కారు దిగి వచ్చి, మెయిన్ రోడ్లు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయా...? అంటూ , బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్ల కార్డ్ చేతబూని నినదిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వ హించిన ర్యాలీలో పాల్గొనటం విశేషం. ఎమ్మెల్యే, కార్పొరేటర్ తో కలిసి రోడ్ గుంతలలో మొక్కలు నాటి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ..బీజేపీ ఆధ్వర్యంలో తాము చేపట్టిన ధర్నా,నిరసన ర్యాలీకి మల్కాజి గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మద్దతు తెలిపి, స్వయంగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయినప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసి రావడం, బీజేపీ ధర్నాలో పాల్గొనడం శుభపరిణామమని అన్నారు. తాము ఇది ప్రజల కోసం చేస్తున్నామని, తమ ఇంటి పని కాదన్నారు. ఏ పార్టీ వారైనా తమ ధర్నాలో పాల్గొనవచ్చు నని కార్పొరేటర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ..! జరా మౌలాలి రోడ్లు చూడండి...మీకు ఎంపీగా, ఆ తరువాత పీసీసీ అధ్యక్షుడుగా,ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా మంచి హెూదా, రాజకీయ ఉన్నతి కల్పించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని మౌలాలి రోడ్లు దుస్థితి ఇది.గుంతలు పడి కనీసం నడవటానికి కూడా వీలు లేకుండా ఉన్నాయని ఆమె వాపోయారు. ఈ రోడ్లు బాగు చేయాలని, నిధులు కేటాయించాలని కోరుతూ అనేక మార్లు తాను జీహెచ్ఎంసీ అధికారు లు, మేయర్ దృష్టికి తీసు కుని వెళ్ళినా, ఫలితం లేక పాయే... అందుకే కార్పొరేటర్ గా ప్రజల పక్షాన రోడ్డు ఎక్కినం...ఇకనైనా మరమ్మతులు చేయించండి సీఎం గారూ...అని కార్పొరేటర్ వేడుకున్నారు. మారుతీ నగర్ మెయిన్ రోడ్డు, జేబీఆర్ స్కూల్, సంతోషీమానగర్ డిఏవి స్కూల్, ఎంజే కాలనీ, ద్వారకామయి కాలనీ మెయిన్ రోడ్ల పరిస్థితి చాలా ఘోరంగా ఉందన్నారు. ఏ డివిజన్ అభివృద్ధి గురించి చెప్పాలన్నా ఆ డివిజన్ లో రోడ్లను చూస్తే అర్థమవుతుందని, మెయిన్ రోడ్లే ఇలా ఉంటే ఎలా అని కార్పొరేటర్ తన ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోడ్లపై ప్రతి రోజు వందలాది మంది ప్రయాణం చేస్తుంటారని, గతంలో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు అన్ని ఈ మెయిన్ రోడ్లపై తిరిగేవ ని, ఆఫీస్ లకి వెళ్లే వాళ్ళు, స్కూల్క్ కు వెళ్లే చిన్న పిల్లలు, వారి తల్లిదండ్రులు ఇవే రోడ్లను ఉపయోగిస్తారని ఆమె చెప్పారు. మూడు సంవత్సరాలుగా మెయిన్ రోడ్లను బాగు చేయండి అని అడుగుతున్నా వాటికి శాంక్షన్లు ఇవ్వకుండా, నిధులు కేటాయిం చకుండా మౌలాలి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికా రులు పన్నులు వసూళ్ళపై చూపే శ్రద్ధ, ప్రజలకు కనీసం రోడ్ సదుపాయాలు కల్పించడంలో చూపడం లేదని ఆమె విమర్శించారు. పన్నులు కట్టేది ఒకరు, పనులు అయ్యేది మరొకరికా...? మం చిగా ఉన్న రోడ్లకు మాత్రం పదే పదే నిధులు కేటాయించడంతో సంబంధిత కాంట్రాక్టర్లు ఇక్కడికి వచ్చి, మళ్లీ ఈ రోడ్లను తవ్వి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. నడవడానికి కూడా వీలులేనటువంటి మౌలాలి మెయిన్ రోడ్లకు మాత్రం నిధులు కేటాయించడం లేదని కార్పొరేటర్ అధికారులు పని తీరును తప్పుబట్టారు. మౌలాలి డివిజన్ లో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించక పోవడం లో ఆంతర్యమేమిటో, ఆపుతున్నదెవరో...ఆ రాజకీయం ఏమిటో...? ఇందులో అధికారులు ఎందుకు పావు లుగా అయ్యారో...? అర్థం కావడం లేదని కార్పొరే టర్ తీవ్ర ఆవేదనను వెలిబుచ్చారు. మెయిన్ రోడ్లు చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాయని, గుంతల కారణంగా రోజూ ప్రమాదాలు జరుగుతు న్నాయి.. గతంలో బస్సులు తిరిగేవి స్కూల్లకు వెళ్లే రోడ్లు ఆఫీసులకు వెళ్లే రోడ్లు కాబట్టి వాళ్లంతా మా రోడ్లు బాగు చేయటం లేదని రోడ్ ఎక్కి ధర్నా చేస్తున్నారు. దానికి నన్ను మద్దతు కోరారు. నేను ప్రజల పక్షాన్నే ఉంటాను..అని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ ధర్నాలో కాలనీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సెక్రటరీ శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, క్రియేటివ్ నగర్ ప్రెసిడెంట్ లోకనాథం, నెహ్రు నగర్ ప్రెసిడెంట్ మల్లికార్జున రావు, సుధాకర్, ఎంజే కాలనీ ప్రసాద్ చౌదరి, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, పూలపల్లి భరత్ భూషణ్ యాదవ్ ,వెంకటేష్ నేత, లింగారావు, వంశీ రెడ్డి, పృథ్వి, అఖిల్, నటరాజ్, అభిషేక్, రేఖా, రమణతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాబా సమేత బాలాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా శ్రీ సాయిబాబా సమేత బాలాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సీతాఫలమండి కార్పొరేటర్ సామల హేమ సందీప్ దంపతులు, ఆలయ చైర్మన్ నాగులూరి సాయిబాబా, మరియు కుటుంబ సభ్యులు, ప్రముఖ బిల్డర్ కుంచాల ఏడుకొండలు, బీఆర్ఎస్ నాయకుడు కరాటే రాజు, ఆలయ ధర్మకర్తల మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ రాములోరి కళ్యాణ మహొత్సవ వేడుకల్లో డా. కోట నీలిమ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; సనత్ నగర్ నియోజకవర్గంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆయా ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు మరియు సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా కోట నీలిమ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, శ్రీరామనవమి పర్వదినం ప్రజలందరికీ శాంతి, ఐక్యత, అభివృాఎద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు డా. నీలిమ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమా తో పాటు సనత్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతల్‌కుంటలో ఘనంగా శ్రీ సీతారాములు ళ్యాణ వైభోగం

### కళ్యాణంలో పాల్గొన్న లగ్గోని శ్రీ ధర్‌గౌడ్ దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ అధినేత, వనస్థలిపురం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, తెలంగాణ సమాజం రామరాజ్యం కావాలని ఈ సందర్భంగా లగ్గోని శ్రీధర్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా రాములోరి కళ్యాణ వేడుకలు



జీటీఎస్ దేవస్థానం ఆవరణలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలో పాల్గొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ తదితరులు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

## డాక్టర్ మనోజ్ రెడ్డి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, జీవన నాణ్యతను పెంచుకోవాలని చెప్పడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ముఖ్య ఉద్దేశమని డాక్టర్ మనోజ్ రెడ్డి అన్నారు. ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు.. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలని అనుకుంటే కచ్చితంగా మీరు కొన్ని జీవనశైలి పద్ధతులను పాటించాలన్నారు. లైఫ్ స్టైల్ మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చు నని చెప్పారు. దీనికోసం ప్రతి ఒక్కరూ పాటించాల్సిన 10 చిట్కాలను వివరించారు. 1) తగినంత నీరు తీసుకుంటూ హైడ్రేటెడ్ గా ఉండాలని సూచించారు. శరీరంలో నీరు తగ్గితే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు. 2) సమతుల భోజనాన్ని ప్రతి పూట తినే భోజనంలో ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ,ఖనిజ లవణాలు, పండ్లు, కూరగాయలు ,తృా ఎణధాన్యాలు, కోడిగుడ్లు, చికెన్ వంటివి ఉండేలా చూసుకోవాలని కోరారు. 3) వారానికి కనీసం 150 నిమిషాల వ్యాయామం చేయడం అవసరం అన్నారు. శారీరక శ్రమ చేయడం వల్ల మానసిక స్థితి



మెరుగుపడి గుండె ఆరోగ్యం కాపాడుకోవచ్చునని తెలిపారు. 4) ఆహారం ఎంత ముఖ్యమో శరీరానికి నిద్ర కూడా అంతే ముఖ్యమని అన్నారు. రోగనిరోధక వ్యవస్థ చక్కగా ఉండాలన్న మానసిక స్థితి నియంత్రణలో ఉండాలన్న శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలన్న ఖచ్చితంగా శరీరానికి తగినంత నిద్ర ఉండాలని అన్నారు. 5) ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం లోతైన శ్వాస వ్యాయామాలు యోగ పచ్చని ప్రకృాఎతిలో గడపడం వంటివి చేయాలి ఇవన్నీ కూడా ఒత్తిడి తగ్గిస్తాయి అన్నారు. ఆధునిక జీవితంలో ఒత్తిడి ఎక్కువ కావడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో ప్రభావితం అవుతుందని చెప్పారు. 6) మద్యం వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. కాలేయం దెబ్బతిని కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. 7) ధూమపానాన్ని మానేస్తే ఆరోగ్యం గణనీయంగా పెరుగుతుందని, ఎన్నో వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని చెప్పారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బులు రావడానికి అవకాశం ఉందన్నారు. 8) అంటువ్యాధులు రాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలి. ప్రతిరోజు రెండుసార్లు దంత దావనం, ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోవడం, రెండు పూటలా స్నానం చేయాలన్నారు. 9) శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. మానసిక ఆరోగ్యం బాగుండాలంటే సామాజిక బంధాలు ఆరోగ్యంగా ఉండడం చాలా అవసరం అన్నారు. 10) కొన్ని రకాల హెల్త్ చెకప్ లు చేయించుకోవడం చాలా అవసరమన్నారు. అనారోగ్యాలు ఎలాంటి లక్షణాలను చూపించకుండా ఒకేసారి వెల్లువలా ముంచుకొస్తాయి అన్నారు. వీటిలో ముఖ్యమైనవి రక్తపోటు ,కొలెస్ట్రాల్, మధుమేహం వంటివి. వివిధ రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ లు కూడా చేయించుకోవాలి. తగిన సమయానికి టీకాలు తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని హితోపదేశం చేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; శ్రీ రామ నవమి సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ముషీరాబాద్ సర్కిల్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పల్లకిని మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు.

**బన్సీలాల్ పేట డివిజన్ లో.....** బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావు నగర్ లో గల పోల్ బాల్ హనుమాన్ టెంపుల్, ముషీరాబాద్ సర్కిల్ లోని శ్రీ సీతారామచంద్ర ఆలయం లలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకిని మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు. అదేవిధంగా ఐడిహెచ్ కాలనీ, జయ ప్రకాష్ నగర్, డి క్లాస్, అరుణ్ జ్యోతి కాలనీ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజనల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ ఈవో సత్యమూర్తి, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రాంగోపాల్ పేట డివిజన్ లో...** రాంగోపాల్ పేట డివిజన్ లోని జీరా కాలనీలోని జై భజరంగ్ దేవాలయం, బాలాజీ దేవాలయం, విక్టోరియా రాణి గంజ్, లలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్ కుమార్, ఆంజనేయులు, వెంకట్ బాబు, మహేష్ యాదవ్, గణేష్, అరుణ్ భట్ తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేట డివిజన్ లో...** బేగం పేట డివిజన్ లోని కేసరి హనుమాన్ దేవాలయం, భగవంతా పూర్ లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పీజీ రోడ్ లోని కృాఎష్ణా నగర్ కాలనీలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. పూజల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నరేందర్ రావు, శ్రీహరి, శేఖర్, ఆరిఫ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అమీర్ పేట డివిజన్ లో...** అమీర్ పేట డివిజన్ లోని ధరం కరం రోడ్, గంగు బాయి బస్తీ, బి టైప్ క్వార్టర్స్ లలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, డివిజన్ అద్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ మణి కుమార్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, బలరాం, బాబా తదితరులు పాల్గొన్నారు.

**సనత్ నగర్ డివిజన్ లో...** సనత్ నగర్ డివిజన్ లోని సెవెన్ టెంపుల్స్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అదే విధంగా జెక్ కాలనీ, టైప్ క్వార్టర్స్, సుందర్ నగర్, ఉదయ్ నగర్ కాలనీ, రవీందర్ నగర్, భగత్ సింగ్ పార్క్ లలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, పియూష్ గుప్తా, భూపాల్ రెడ్డి, జెక్ కాలనీ ప్రతినిధులు సుబ్బరాజు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీతాఫలమండి అంబేడ్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి కార్యక్రమం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథుల్లో ఒకరిగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్విచ్చేసి బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ వె ల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్, తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు మరియు సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణ, విద్యాసాగర్, గడ్డం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ గిరి, తెదేపా సీనియర్ నాయకురాలు శశిరేఖ, సీనియర్ నాయకులు చిరంజీవి రాజు, వెంకటస్వామి, శంకర్ ముదిరాజ్, టెంట్ హౌస్ శంకర్, సాయి మరియు పెద్ద ఎత్తున సంబంధిత అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా..

## తల్లి - శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం

### డా. డాక్టర్ షబ్నం రజా అఖ్తర్

### ఆరోగ్యవంతమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఒక కొత్త జీవితం అనేది దేవుడిచ్చిన అద్భుతమైన వరం! దీనికి మంచి ప్రారంభం కావాలంటే తల్లి, శిశువు ఆరోగ్యమే ప్రధాన బలంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 కి ఆరోగ్యవంతమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు అనే థీమ్ను ప్రకటించడంతో అందరి దృాఎష్టి అనివార్యంగా తల్లి, శిశు ఆరోగ్యం పైకి మళ్లించే అవకాశం ఏర్పడింది. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి తల్లి, ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన చికిత్స, పోషణ అందాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాలకు ఒక తల్లి గర్భధారణ సంబంధిత సమస్యల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే, 28 రోజులు కూడా పూర్తి కాకముందే ప్రతి ఏడాది 25 లక్షల కంటే ఎక్కువ శిశువులు చనిపోతున్నారు. ఇవి చాలావరకు సరైన వైద్యసేవలు, పోషకాహారంలో లోపం, పరిశుభ్రత లేకపోవడం వల్ల జరుగుతున్నాయి. ఈ సమస్య లపై చర్యలు తీసుకోవడం అత్యవసరం. ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా మలక్ పేట లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ ప్రసూతి, గైనకాలజిస్ట్ డా. డాక్టర్ షబ్నం రజా అఖ్తర్ మాట్లాడుతూ,ఒక తల్లి ఆరోగ్యం కుటుంబం ఆరోగ్యానికి మూలస్తంభం. గర్భధారణ సమయం లో సరైన వైద్యపరీక్షలు, సురక్షిత డెలివరీ, తగిన పోషకాహారం, సకాలంలో వైద్యసేవలు, ఇవన్నీ తల్లి–శిశువు ఆరోగ్య భవిష్యత్తుకు చాలా కీలకం ఉంటుందని సూచించారు. తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం అంటే భవిష్యత్ తరాల ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడమే అని తెలిపారు. గర్భిణీలు తప్పనిసరిగా రెగ్యులర్గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఇనుము అవసరమైన విటమిన్లతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవడం ముఖ్యం. శరీర దృాఎఢత్వం కోసం తగిన వ్యాయామం చేయాలి. తల్లి, శిశువు ఆరోగ్యానికి అవసరమైన వ్యాక్సినేషన్ తప్పకుండా తీసుకోవాలి. అలాగే, తీవ్రమైన నొప్పి, మగత, వాపు వంటి లక్షణాల్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యసలహా తీసుకోవాలి. మానసికంగా ప్రశాంతంగా ఉండేందుకు కుటుంబ సభ్యులు, వైద్యుల మద్దతు తీసుకుంటూ ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ఆరోగ్యకరమైన గర్భధారణకు చాలా అవసరం అని డా. డాక్టర్ షబ్నం రజా అఖ్తర్ తెలిపారు. ఈ దిశగా కేర్ హాస్పిటల్స్ ఆధునిక న్యోనటల్ కేర్ యూనిట్లు, తల్లి–శిశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తోంది. ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా అవగాహన పెంచడం, పాలసీ మేకర్లు, డాక్టర్లు, ప్రజల మధ్య సహకారం పెరగడం చాలా అవసరం. ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రతి తల్లి ఆమె ఆరోగ్యాన్ని మొదట ప్రాధాన్యతగా తీసుకోవాలి, రెగ్యులర్ చెకప్ చేయించుకోవాలి, పోషకాహారాన్ని పాటించాలి, శిశువు ఆరోగ్యాన్ని నిర్ధారించుకోవాలి. ఆరోగ్యవంతమైన తల్లి కోసం ఆరోగ్యవంతమైన భవిష్యత్తు!

సూర్య
www.suryaa.com

సోమవారం
7 ఏప్రిల్ 2025

# దళిత హక్కుల స్ఫూర్తి ప్రదాత బాబూ జగ్జీవన్ రామ్

## మీరాజీని ఘనంగా సన్మానించిన డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : దళిత హక్కుల స్ఫూర్తి ప్రదాత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన కుమార్తె మీరాజీని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి కలిసి సాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయురాలు మీరా కుమారి అని తండ్రి బాబు జగ్జీవన్ రామ్‌కు చేదోడు వాదోడుగా ఉంటూ ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ భారత పార్లమెంట్ దిగువ సభకు ఐదు సార్లు ఎన్నికయి కేంద్ర మంత్రిగా లోకసభ మొదటి మహిళా స్పీకర్‌గా ఎన్నికయిన ఘనత మీరా కుమార్‌జీకే దక్కుతుందని పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు మీరా కుమార్‌లాగా జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో పయనించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మీరా కుమార్ సంతోషం వ్యక్త పరచి తనను కలసిన డాక్టర్ రవిశేఖర్‌రెడ్డిని అభినందించి కృతజ్ఞత తెలియజేసారు.

## ఓబిసి చైర్మన్ పసుపులేటి వీరభాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సింగిరెడ్డి జన్మదిన వేడుకలు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఓబిసి చైర్మన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పసుపులేటి వీరభాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఆయన కార్యలయం వద్దకు భారి సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు తరలివెల్లి పూలబోకేలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువలు కప్పి భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. కే క్ కట్ చేయించి తినిపించారు. సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని, కార్యకర్తలందరికి అందుబాటులో ఉంటున్నారని ఓబిసి చైర్మన్ పసుపులేటి వీరభాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి రేగోటి సురేష్ , పార్టీ ఉపాధ్యక్షులు జిమ్మల దేవేందర్‌రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కొళ్ల నాగరాజు, దామాల ప్రభాకర్‌రావు, సత్యానారయణ, మొగిలిపాక వెంకటేష్, భిక్షపతి కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా రాములోరి కళ్యాణం

### కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేసిన గంగం ప్రేమ్‌నాద్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుక వైభవంగా జరిగింది. విశేషంగా పాల్గొన్న భక్త జనం కళ్యాణాన్ని తిలకించి పులకించి పోయారు. కళ్యాణ మహోత్సవంలో శ్రీ రామ్ రియల్ ఎస్టేట్ అధినేత గంగం ప్రేమ్‌నాథ్ కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ శ్రీ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి కరుణా కటాక్షాలతో గత పది సంవత్సరాలుగా శ్రీ రామ నవమి సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కల్గించే భాగ్యం తనకు దక్కడం అదృష్ట దాయకంగా భావిస్తున్నానని, ఈ సారి అన్నదాన కార్యక్ర్మంలో సుమారు 3 వేల మంది భక్తులు పాల్గొన్నారని ఈ సందర్భంగా గంగం ప్రేమ్ నాద్ తెలిపారు. స్వామి వారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖ శాంతు లతో ఉండాలని ఈ సందర్భంగా గంగం ప్రేమ్‌నాద్ ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మురళికృష్ణ, గంగం రాజు, తదితరులు పాల్గొన్నారు.



## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని దేవాలయాలు, కాలనీల్లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు

### వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని దేవాలయాలు, కాలనీల కమ్యూనిటీ హాల్‌లలో శ్రీ సీతారామచంద్రుల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. డివిజన్ పరిధిలోని శ్రీ వీరాజంనేయ స్వామి కాలనీ, శ్రీ శ్రీనివాసుపురం కాలనీ, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, గాయత్రినగర్ ఫేస్ –2, ఏపిఆర్ క్రిస్టల్ విల్లాస్, భవాని ఎన్‌క్లేవ్, ఎస్‌కెడినగర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, బిఎన్‌రెడ్డినగర్ పోచమాంబ ఆలయం, మారుతీనగర్, శ్రీపురం కాలనీ ఫేస్–2, బృందావన్‌మెడోస్, జక్కిడినగర్ కాలనీ, చైతన్యనగర్, ఆర్‌ఎస్‌ఎస్ గ్రౌండ్స్ ఎన్జీఓస్‌కాలనీ, వైదేహినగర్, విజయపు రి కాలనీ, సాహెబ్‌నగర్ హనుమాన్ దేవాలయం, హస్తినాపురం శ్రీనివాస కాలనీ, సాయిబాబాదేవాలయాలలో జరిగిన వేడుకలలో ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు కల్లు విష్ణువ ర్ధన్‌రెడ్డి, బాకారం నర్సింహ్మారెడ్డి, రవిశంకర్, గునగంటి మహేష్‌గౌడ్, సురేష్‌కుమార్, భాను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాస్థలి రామాలయంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదుర్గాస్థలిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని, పెద్ద ఎత్తున కాలనీల వాసులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారని ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టెంపుల్ సెక్రటరీ నాగరాజు గౌడ్, శివలక్ష్మి, హరినాద్‌రావు, నరేందర్, వెంకన్న బాబు, శ్రీ కాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

### కన్నులపండువగా సీతారాముల కల్యాణ మహోత్సవం

### శోభాయమానంగా శోభాయాత్ర





నల్లకుంట, మేజర్ న్యూస్: శ్రీ రామనవమి పర్వదినాన్ని ఆదివారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరువుకున్నారు.డి.డి.కాలనీలోని శ్రీ అహోబిలం మఠం ప్రాంగణంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాని వైభవంగా నిర్వహించారు.మేనేజర్ శ్రీనివాస చారి కార్యక్రమాని పర్యవేక్షించారు.నల్లకుంటలోని శంకరమఠంలో, విద్యానగర్ లోని శివం ప్రాంగణంలో,పాత రామాలయం ప్రాంగణంలో,శివం రోడ్,బాగ్ అంబరపేట లోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాని కన్నులపండువగా నిర్వహించారు.సాయంత్రం శ్రీ రామనవమి ఉత్సవ సమితి, అంబరపేట ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల శోభాయాత్ర శోభాయమానంగా కోనసాగింది.ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పోరేటర్ అమృాఎత, పలువురు నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రాంగోపాల్ పేట్లో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



హైదరాబాద్ న్యూ సిటీ బ్యూరో; ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా, సకల జగతికి ఆనందకరమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కల్యాణం రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలోని జీరా బాలాజీ టెంపుల్, జీరా బజరంగ్ టెంపుల్, విక్టోరియా రాణిగంజ్, మరియు కృాఎష్ణ నగర్ కాలనీ స్థానికులు ఏర్పాటుచేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ మరియు డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ హైదర్ బస్తి సంతోషిమాత టెంపుల్, హైదర్ బస్తి రామ్ భజన సభ టెంపుల్, కుర్మా బస్తీ, కలాసిగూడ ముత్యాలమ్మ టెంపుల్, విశ్వకర్మ సంఘం, నల్లగుట్ట గైడెన్ బాగ్, నల్లగుట్ట చుట్టాల బస్తి స్థానిక బస్తివాసులు ఏర్పాటుచేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జనార్ధన్, గణేష్, ఆంజనేయులు, గౌరీ శంకర్, విట్టల్, అభిషేక్, కిషోర్, వినయ్, మహేష్, టీనా, బండారుసాయి, ప్రవీణ్, మహేందర్, సాయి, సందీప్, ప్రేమ్, సతీష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
7 ఏప్రిల్ 2025

# రెనోవా నీలిమ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులోని రెనోవా నీలిమ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ ఉత్సవానికి హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి శ్రీధర్,గ్రూప్ సీఓఓ డాక్టర్ రవీందన్రాథ్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు.వేద పండితుల సమక్షంలో భక్తిశ్రద్ధల నడుమ కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.స్వామివారు, అమ్మవారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలు,తాలిబొట్టును అందజేశారు.ఉత్సవాలను తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.సీతారామచంద్రుల కల్యాణం కనులారా వీక్షించి తరించారు.అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ ఉత్సవంలో మల్టీ స్పెషాలిటీ సీఈఓ డాక్టర్ ఎస్.రాధాకృాఎష్ణ,గైనకాలజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ పి.నీలిమ,జీఎంలు డాక్టర్ ఆర్.జె.వి.ఎస్ సాయి మహదేవ్,రామ్ సుబ్బా రెడ్డి,శివసుబ్రహ్మణ్యం,శ్రీవల్లి, రఘునాత్,హెచ్సీఓఓ డాక్టర్ మసూద్,విపి బిల్డింగ్ కిశోర్,హాస్పిటల్ సిబ్బంది తదితరులున్నారు.

## మనిషి ధర్మం తప్పకుండా ఎలా జీవించాలో చూపించిన శ్రీ రామచంద్ర ప్రభువుని ప్రతి ఒక్కరు ఆదర్శగా చూసుకోవాలి

### శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ రామ నవమి వస్తుందంటే చాలు ఊరు వాడా సందేడి సందడి, రావణుడి సంహారం కోసం నరుగుగా జన్మించాడు శ్రీ విష్ణువు. మానవుడుగా పుట్టి దేవుడుగా కొలువబడుతున్నాడు. ప్రజల సంక్షేమం కోసం తండ్రి మాటను జవదాటని తనయుడుగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైనా నిరంతరంఆమె కోసం పరి తపించే భర్తగా వారి మాటకు విలువ నిచ్చిన రాజుగా మనిషి దర్మం తప్పకుండా ఎలా జీవించాలో చూపించిన శ్రీ రామ చంద్ర ప్రభువుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా చూసుకోవాలని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ తెలిపారు. శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురం లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, దుర్గాస్థలి లో జరిగిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాన వేడుకల్లో సంజయ్‌కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి కృపతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్



ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి సంస్థానము చైర్మన్ ఎం.వి. మని శేఖర్, అద్యక్షులు జి. అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. పురుషోత్తం, కోశాధికారి ఉప్పు వెంకటేష్, దుర్గాస్థలి ఆలయ చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌లు ఉన్నారు.

# శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో వి.జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : శ్రీరామ నవమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలోని కాలనీ లలో సీతారాముల కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల,మియపూర్ డివిజన్ సాయి బాబా ఆలయం,మియపూర్ ,చందానగర్ డివిజన్ దీప్తిశ్రీ నగర్,మియపూర్ డివిజన్,మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ లలో నిర్వహించిన కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ శ్రీరాముడు పాటించిన ధర్మం,అందించిన సుపరిపాలన మనకు ఆదర్శం,లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరం అని,ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచందడు అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,వీరేందర్ గౌడ్,సునీత ప్రభాకర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,కట్ల శేఖర్ రెడ్డి,కృాఎష్ణ గౌడ్,డాక్టర్.దశరథ్,మన్నెపల్లి సాంబశివరావు,మోహన్ ముదిరాజ్,యలమంచి ఉదయ్ కిరణ్,భరత్,కార్తిక్ గౌడ్,సురేందర్,విజేందర్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణమహెూత్సవంలో కార్పొరేటర్ హమీద్ పటేల్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శ్రీరామ నవమి పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాకు, రాజా రాజేశ్వరి నగర్, ఓయూ ప్రొఫెసర్ కాలనీ, గోల్డెన్ తులిప్ కాలనీ, జనార్దన్ హిల్స్ కాలనీలలో జరుగుతున్న సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలలో కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామచంద్రుల వారికీ ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ప్రతి ఒక్కరికి శ్రీరామ నవమి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో సుద్దపల్లి విజయ్ కృాఎష్ణ, జే. బలరాం యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అజయ్, కొండల విద్యా సాగర్ రెడ్డి, ముప్పా రమణ, విజయ్ శర్మ, పూదోట సౌరయ్య, మద్దిలేటి, శివాజీ, మను సింగ్, కోతి శంకర్, గోపి కృాఎష్ణ రావు, అరుణ్, ఓబుల్ రెడ్డి, శ్రీకాంత్, అజిత్ రెడ్డి, సురేష్, తిరుపతి రావు, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## గచ్చిబౌలి డివిజన్ లో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

### పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పురస్కరించుకొని గచ్చిబౌలి పరిధిలోని నల్లగండ్ల లో గల అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లిలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ సభ్యులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను,బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామం వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలరించిన గయో పాఖ్యానం నాటకం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశారదానగర్ కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం సాయంత్రం కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ పౌరాణిక నాటకం గయోపాఖ్యానం నుండి శ్రీ కృష్ణార్జున సంవాదం ఘట్టం ప్రేక్షకులను ఆలరించింది. శ్రీ కృష్ణుడుగా కొప్పోలు జగన్నాధరావు, అర్జునుడుగా తంగిరాల అరుణకుమార్, తమ గాన అభినాయలతో ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. నాటకానికి సంగీత సహకారం వి. వేణుగోపాలచారి అందించారు. దేవాలయ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు యజ్ఞ భగవాన్, సి.వి. సుబ్బారావులు కళాకారులను కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్ నరసింహారావు, సిహెచ్. హరిప్రసాద్‌రావు, సభ్యులు టి. యాదగరిరావు, ఎస్. అప్పారావు, సూర్యనారాయణరావు, వి.వి శాస్త్రి, సాంబశివరావు, శివరామప్రసాద్, అప్పలాచారి, వై.రామక్రిష్ణ, విష్ణుమూర్తి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లికార్జున్ రావు, మహిళా సభ్యులు సుభాషిణి, అంజనీదేవి, లక్ష్మిభాయి, లక్ష్మి, వై. వీరన్న తదితరులు పాల్గొన్నారు. రానున్న తరాలకు పౌరాణిక నాటకాల ప్రాముఖ్యతను తెలియజేసే అవసరం ఎంతైనా ఉందని, నాటకాలను ప్రోత్సహించాలని కళాభారతి సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాదరావు తెలియజేశారు.

# ప్రశాంత్‌నగర్‌లో ఘనంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి ళ్యాణ మహొత్సవం

## వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవాలయం ప్రాంగణంలో శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీలోని కనకదుర్గ దేవస్థానం, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నిర్వహించిన కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. వేడకలకు టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అద్యక్షుడు బూడిద నందారెడ్డి, చల్లమల్ల కృష్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం, భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆలయ కమిటి అద్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, కోశాధికారి కొండ వీరేశలింగం, గౌరవ అద్యక్షులు బూడిద యుగందర్‌రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధు సూదన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందారెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, యువిఎన్ బాబు, అశోక్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, కుట్ల నర్సింహ్మా యాదవ్, స్వర్ణమాదవి, చంద్రశేఖర్‌రెడ్డి, దాము మహేందర్, సాయిబాబా టెంపుల్ సెక్రటరీ వేణు, రవీంద్ర, సాంభశివరావు, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తో పాటు వేడుకల్లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గసభ్యులు పుట్టా గంగయ్య. **మేజర్ న్యూస్/ హైదరాబాద్**



శ్రీరామ నవమి సందర్భంగా ఎస్సార్ నగర్ లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పాటు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,నాయకులు హనుమంత రావు,దాడి ప్రవీణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

**అమీర్ పేట/మేజర్ న్యూస్**



శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ లో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ సీతా రాముల వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు పొందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి తదితరులు. **మేజర్ న్యూస్ / జూబ్లీహిల్స్** ....




బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు బీజేపీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి జీడీ. బాలచందర్ గౌడ్, సీనియర్ నాయకులు బాబుసింగ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు

**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**




సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సీతాఫలమండి డివిజన్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈ.వీ. నరేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కనక ట్ల హరి, కందటి నాగేశ్వర రెడ్డి, అంబాల రాజేశ్వర రావు, ఆకారం రమేష్, నీలి శ్రీనివాస్, ముఠా గణేష్, భాస్కర్, ప్రభు గుప్తా, కుమారస్వామి, సందీప్ ముదిరాజ్, యుద్ధవీర్, దేవుడు కుమార్, ఈ.ఎల్ ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆవిర్భావం తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని సిద్ధాంతపరంగా ధర్మం కోసం దేశం కోసం నరేంద్ర మోడీ పని చేస్తున్నారని మేకల సారంగపాణి అన్నారు. తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ ఏ ఎన్నికలైనా గెలుపు ఖాయమని మేకల సారంగపాణి ధీమా వ్యక్తం చేశారు.



వెంగళరావునగర్‌లో...

వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

## బిసిల పోరు గర్జలో పాల్గొన్న విశ్వకర్మ నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇటీవల డిల్లీలో జరిగిన బిసి పోరు గర్జన కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం నాయకత్వంలో విశ్వకర్మ నాయకులు అనంతోజు బ్రహ్మాచారి, కుల్కచర్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో విశ్వకర్మ నాయకులు పాల్గొన్నారు. పోరుగర్జనకు హాజరై విజయవంతం చేసిన విశ్వకర్మలు, బిసి నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా జగన్నాదం ఉద్యమ వందనాలు తెలపారు. పోరు గర్జన కార్యక్రమంలో బిసి సంఘం విశ్వకర్మ నాయకులు దిగోజు నరసింహాచారి, పాములపర్తి వేణుగోపాల చారి, బడ్ల బిక్షపతి, వెంకటేష్, సుదర్శన్, మహిళా సంఘం నాయకులు జయశ్రీ, గంగాభవాని, స్వప్న, అరుణ, విజయమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ సీతా రాముల క ళ్యాణ మహోత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని జనప్రియ హోమ్స్‌లో నెలకొన్న శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో కాలనీల వాసులు, భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించి పోయారు. కార్యక్రమంలో ఆలయ పౌండర్ చైర్మన్ పి.వి. నరసింహారావు, ఆలయ కమిటి సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం కాంప్లెక్స్‌లో బి.జె.పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన జక్కిడి ప్రభాకర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం కాంప్లెక్స్‌లో పార్టీ జెండాను బిజెపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై దీన్ దయాల్ ఉపాధ్యా ప్రవచించిన ఏకాత్మ మానవతా వాదానికి కట్టుబడి, అటల్, ఆద్వాని తదితరనేతల మార్గదర్శనంలో అమిత్ షా నాయకత్వంలో బిజెపి ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారత దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలిపే యజ్ఞంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, నూతి శ్రీనివాస్, తడకమళ్ల విజయ్‌కుమార్, వాసుచౌదరి, అరుణ్‌జోగి, రవీందర్‌రెడ్డి, లక్ష్మన్, కాటం క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని పాలన ఆదర్శనీయం

## 'మైనంపల్లి'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రీరాముని పాలన జనరంజకమని, ఆయన పాలన ఎన్నటికీ ఆదర్శనీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వ హించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వానికి హాజరై, స్వామి వారి ఆశీర్వాదం తీసు కున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా 'మైనంపల్లి' భక్తులకు, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజ లకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## వనస్థలిపురం రామగిరి క్షేత్రంలో అంగ రంగ వైభవంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

### పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

వనస్థలిపురం, మేజర్న్యూస్ఃవనస్థలిపురం రామగిరి క్షేత్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. వనస్థలిపురం, బిఎన్రెడ్డినగర్ డివిజన్లలోని కాలనీలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. విశేషంగా హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 5 వేల మంది వరకు భక్తులు పాల్గొన్నట్లు తెలిసింది. ఉత్సవంలో భాగంగా సాయంత్రం స్వామి వారి గరుడ వాహన సేవ, తిరువీధి ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతా రామచంద్రస్వామి వారి 27 వ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో ఉదయం మంచి జ్ఞానానికి, విధ్యాభివృద్ధికి లక్ష్మీ హయగ్రీవ ఇష్టి, వసంతోత్సవం, శ్రీ రామ పట్టాభిషేకం, సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు టి. లక్ష్మారావు, ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్, కోశాధికారి డా. పి. పద్మనాభరావు, సహాయ కార్యదర్శి భవాని ప్రమోద్ కుమార్లు తెలిపారు.



శ్రీ రామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ, నెస్ట్ అపార్ట్మెంట్, వెర్టెక్స్ ప్రైడ్, జయ భారత నగర్, రామ నరేష్ నగర్ కాలనీ, హెచ్ఎంటి హిల్స్ కాలనీ, సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి ఆలయం, భాగ్య నగర్ ఫేజ్ 1, సమత నగర్ మిత్ర హిల్స్ కాలనీ ల్లో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సీతారామ కళ్యాణం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు,



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం వేడుకల్లో డివిజన్ లో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ, షర్బత్ పంపిణీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రీ రామనవమి పురస్కరించుకుని ఆదివారం మౌలాలి భరత్ నగర్ లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ, షర్బత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో స్థానికులు జానీ, రాందాసు రాజు, నాగరాజు, అకాని రవి, అకాని మధు, లక్ష్మణ్, రాము, వెంకటేష్ జనార్దన్, లడ్డూ, బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్, దుంబాల సత్త య్య, అమీనుద్దీన్, ఆదినారాయణ, వంశీ, బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, సాధిక్, నవాబ్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ దంపతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రాముల వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పేర్కొన్నారు. కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ కళ్యాణోత్సవం వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ దంపతులు పాల్గొని ఆలయ అర్చకులు వేదఆశీర్వచనలతో ఆశీర్వదించారు. అనంతరం నవీన్ కుమార్ భక్తులకు ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన అడ్మిషన్ డైరెక్టర్‌ను కలిసిన రామారావు



కూకట్ పల్లి జేఎన్టీయూలో అడ్మిషన్ డైరెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ ను ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షులు చిట్నీడి వెంకట రామారావు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్ గా ఎన్నో హోదాల్లో విద్యార్థులకు సేవలు అందించిన ఘనత బాలునాయక్ దే అన్నారు. బాలునాయక్ సేవలు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో అవసరం అన్నారు. బాలునాయక్ తన ఉద్యోగ విధుల్లో భాగంగా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయం ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శ్రీ రామ నవమి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం పల్లకిసేవా అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు రమణ వారి బృాఎందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామస్తులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతా రాములు కళ్యాణాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు.

## ప్రజలందరికీ ప్రశాంత జీవితాన్ని అనుగ్రహించాలి

### –టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: శ్రీరామ నవమి సీతారాముల కల్యాణోత్సవాలు ప్రజలందరికీ ప్రశాంత జీవితాన్ని అనుగ్రహించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.సనత్ నగర్ డివిజనులోని జెక్ కాలనీ,హనుమాన్ దేవస్థానం,అమీర్ పేట డివిజన్ వివిధ ప్రాంతాల్లో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు.భక్తులతో కలిసి దేవతామూర్తులకు పూజలను జరిపించారు.పండితుల వేదాశీర్వచనాలను పొందారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీరామ నవమికి సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరుగుతోందన్నారు.కల్యాణోత్సవాలను చూసి మనసు తన్మయత్వం పొందుతోందన్నారు.ప్రజలందరూ కుల,మతాలకు అతీతంగా వేడుకలకు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించడం భిన్నత్వంలో ఏకత్వానికి చిహ్నంగా అభివర్ణించారు.ప్రజల మధ్య సోదరభావం ఇదే విధంగా పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భవ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని బొమ్మల గుడి చౌరస్తా, ప్రియదర్శిని కాలనీ, కుంట్లూర్ రోడ్డు వై-జంక్షన్ వద్ద బీజేపీ ఆవిర్భావ దినోత్సవం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరేసి, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ బీజేపీ 45 ఏళ్ల ప్రస్థానంలో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిందని, ప్రధానంగా గ్రామాలు, పేదలు, రైతుల అభివృాఎద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అలాగే, పార్టీ కార్యకర్తల త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృాఎషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కార్యకర్తల కృాఎషి పట్టుదలతోనే ఈరోజు దేశంలోనే కాకుండ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని, ఇది పార్టీ కార్యకర్తల కృాఎషి ఫలితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, ముత్యం రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రఘువంశ రామయ్య, సుగుణాల సీతమ్మ కళ్యాణం, కమనీయం

## మధురానగర్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక ఆదివారం కన్నుల పండువగా జరిగింది. కాలనీలోని శ్రీ సాగి రామకృష్ణం రాజు సామాజిక భవనంలో సంక్షేమ సమితి వారు ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. ధశరథ మహారాజు జ్యేష్ఠ కుమారుడు రామయ్యకు, జనక మహారాజు ఏకైక కూతురు జానకి (సీతమ్మ)ను ఇచ్చి అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. మధురానగర్ పుర ప్రముఖులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరైన ఈ వేడుకలో ముందుగా రాముల వారిని వేణుగోపాల్‌రెడ్డి దంపతులు సీ-55 (203) నుండి సీతమ్మ వారిని సీహెచ్.నాగేశ్వరరావు దంపతులు హెచ్-26 (403) నుండి కళ్యాణ వేదిక (శ్రీ సాగి రామకృష్ణం రాజు హాలు)కు ఉదయం 10:30 గంటలకు తీసుకుని వచ్చి అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అనంతరం నిమ్మగడ్డ రామకృష్ణ (జి-90/ఎ-103) దంపతులు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది కాలనీ వాసులు విచ్చేసి స్వామి వారి కళ్యాణ వేడుకలను కన్నులార వీక్షించారు. కళ్యాణ వేడుకకు స్థానిక జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య కూడా స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. మధురానగర్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ వర్మతోపాటు, మెస్సర్స్ నూజివీడు సీడ్స్ అధినేత చింతమనేని ఏసుదాస్ స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు అందజేశారు. అన్న సమారాధనకు సుమారు రెండు వేల మంది హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శితోపాటు సంస్థ కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తమవంతు సహాయ సహకారాలను అందజేశారు.

# చిత్రపురి కాలనీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**ఎంఐజి లో కళ్యాణం చేయించిన అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్,హైమాంజిలీ దంపతులు**

**సొసైటీ తరువున చిత్రపురి అన్ని బ్లాక్ లకు ముత్యాల తలంబ్రాలు అందజేసిన సెక్రటరీ దొర**





హైదరాబాద్, మేజర్ న్యూస్: చిత్రపురి కాలనీ లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఐజి లో నిర్వహించిన కార్యక్రమం లో చిత్రపురి సొసైటీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్,హైమాంజిలీ దంపతులు కళ్యాణం చేయించారు. సొసైటీ తరువున చిత్రపురి హెచ్ఐజి కి, హిల్ టాప్ కి, ఎల్ఐజి కి, డూప్లెక్స్ కి, ఎంఐజి కి చిత్రపురి అన్ని బ్లాక్ లకు చిత్రపురి సొసైటీ సెక్రటరీ పిఎస్ఎన్ దొర ముత్యాల తలంబ్రాలు అందజేసారు. ఎల్ఐజి లో జరిగిన అన్న సమారాధనకు సొసైటీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ లక్ష రూపాయలు విరాళం అందజేసినట్టు ఉత్సవ కమిటీ పేర్కొంది. ఎంతో కమనీయంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం చిత్రపురి కాలనీ అన్ని బ్లాక్స్ కి నిర్వచించిన శ్రీరాముని కళ్యాణ మహోత్సవం కి వేలాదిగా భక్తులు తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమం లో చిత్రపురి సొసైటీ కమిటీ సభ్యులు, అన్ని ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా భాజాపా ఆవిర్భావ వేడుకలు

## పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన మాధవరం కాంతారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, : భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ ధనలక్ష్మి సెంటర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరై కమలం జెండాను ఎగురవేసి అందరికీ బిజెపి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించిన భారతీయ జనతా పార్టీ అనేక ఒడిదుడుకులకు నిలబడి నేడు దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, వాజపేయి, అద్వానీ వంటి మహనీయులు చూపిన మార్గంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా దేశం కోసం, ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్న బిజెపి కార్యకర్తలు, అభిమానులు మద్దతుదారులు ఉండడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు, దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల కలలను బీజేపీ సాకారం చేసిందని అన్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు, సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ బిజెపి నినాదానమని తెలిపారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశ వృ‌ఎద్ధి రేటు పెరిగిందని , ప్రపంచ దేశాలు సైతం మోది నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అయోధ్య రామమందిర నిర్మాణం, త్రిపుల్ తలాఖ్, ఆర్టికల్ 370, వఫ్ బోర్డ్ వంటి సాహసోపేతమైన నిర్ణయాలు మోది సారధ్యంలో సాకారమైయ్యాయని అన్నారు. రానున్న ఇరవై ఏళ్లు బిజెపి అధికారంలోకి ఉంటుందని ఈ సందర్భంగా ప్రజలకు కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, రాము, వేణు, శేఖర్, సూరిబాబ, ప్రేమ్ కుమార్, వెంకటరమణ, గణేష్, మురళి, దేశబత్తుల సుధరవి, కార్యకర్తలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, పార్టీ అభిమానులు మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టిభిరామ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్,: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ ల శ్రీ పట్టిభిరామ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామ నవమి వేడుకలు ప్రగతినగర్ మాజీ ఉప సర్పంచ్ చెల్ల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. రాములవారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ (ఐ పి ఎస్) ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి, ఏసిపి శ్రీనివాస్ రావు, సిఐ ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకలకు హాజరైన భక్తులకు ఆదర్శ్ మహిళా సంక్షేమం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




నిజాంపేట్ మేజర్ న్యూస్, శ్రీరామనవమి సందర్భంగా ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం నిజాంపేట గ్రామంలోని హనుమాన్ ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణం కి హాజరైన భక్తులకు మజ్జిగ పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ ఈ వేసవిలో మజ్జిగ ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. ఈ వేసవిలో ప్రతి ఒక్కరూ వడదెబ్బ నుండి సురక్షితంగా ఉండటానికి ఎక్కువ నీరు త్రాగాలని బయటకు వెళ్ళేటప్పుడు గొడుగు తీసుకొని వెళ్ళాలి అని ఆమె కోరారు. ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ ప్రధాన లక్ష్యం మహిళల ఆరోగ్యం సాధికారత కాబట్టి నా బృ‌ఎందం ఎల్లప్పుడూ దాని కోసం కృ‌ఎషి చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, ప్రధాన కార్యదర్శి గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి పాల్గొన్నారు.

## శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో కనుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ రామనవమి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ కోదండ రామ స్వామి వారికి ఉదయం 4.30 ని.లకు అభిషేకము, ఎదుర్కోలు, 10.00 గం.లకు శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవాని తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు.